సాక్షి
శ్రీకాకుళం
బుధవారం, 19, ఏప్రిల్, 2023



మాజీ ఉప రాష్ట్రపతి రాక నేడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు బుధవారం జిల్లాకు రానున్నారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద పుణ్యతిథి, రాగోలు జెమ్స్ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొంటారు.



చారిత్రక కట్టడాలను..

శాలిహుండం బౌద్ధారామాలను అధికారులు పరిశీలించారు. చారిత్రక కట్టడాలు కాపాడాలని పిలుపునిచ్చారు. - IIలో

శ్రీకాకుళం జిల్లా ఉష్ణోగ్రతలు

మండలం	గరిష్ఠం	కనిష్ఠం
ఆమదాలవలస	42°	26°
ఇచ్ఛాపురం	41°	26°
పాతపట్నం	41°	24°
శ్రీకాకుళం	42°	25°



ట్రిపుల్ ధమాకా

నేడు ముఖ్యమంత్రి చేతులు మీదుగా మూడు భారీ ప్రాజెక్టులకు అంకురార్పణ

తండ్రి వంశధారను తరలించి ఒక్క పంట కూడా సరిగ్గా పండని భూములకు రెండు పంటల సిరి ఇస్తే.. అంతకు మించి అన్నట్లు ఆయన తనయుడు అపారమైన ప్రేమ కురిపిస్తున్నారు. రాష్ట్రానికి చిట్టచివరన ఉండి ఏళ్ల తరబడి చిన్నచూపునకు గురైన సిక్కోలులో ఒకేసారి మూడు భారీ ప్రాజెక్టులకు అంకురార్పణ చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా ప్రజల ఆశలకు ప్రాణ ప్రతిష్ట చేస్తున్నారు. వంశధార చివరి భూములకు నీటి తడిని అందించే ఎత్తిపోతల పథకం, దశాబ్దాలుగా ప్రతిపాదనల్లో నలిగి.. స్థానికుల ఆశలతో ఆటాడుకున్న పోర్టు కలను.. అలాగే విశాఖ నుంచి ఒడిశాలోని పారాదీప్ వరకు ఎటువంటి షెల్టర్ లేక గంగపుత్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఎదురవుతున్న ప్రమాదాలను పరిహరించి ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని ఒకేసారి ఆచరణలోకి తేవడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జిల్లాకు ట్రిబుల్ ధమాకా ఆఫర్ ఇచ్చారు. ఈ మూడు ప్రాజెక్టులతో జిల్లా రూపురేఖలు మారిపోనున్నాయి. ఈ ట్రిపుల్ ధమాకాకు మరో బోనస్ తోడయ్యింది. ఆఫ్‌షోర్ పనుల పునఃప్రారంభానికి కూడా సీఎం నేడు శంకుస్థాపన చేయనున్నారు.

–సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం







II లో▸

సీఎం రాకకు సర్వం సిద్ధం

టెక్కలి/సంతబొమ్మాళి/టెక్కలి రూరల్: సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు శంకుస్థాపన కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సంతబొమ్మాళి మండలంలో పర్యటించనున్నారు. ముందుగా మూలపేట సముద్ర తీరం వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించి గంగమ్మ తల్లికి పూజలు చేస్తారు. అనంతరం నౌపడ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ఈ సభా ప్రాంగణంలోనే మూలపేట, విష్ణుచక్రం గ్రామాల నిర్వాసితులతో ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, వంశధార ఎత్తిపోతల పథకం, మహేంద్రతనయ ఆఫ్‌షోర్ పనుల పునఃప్రారంభానికి శంకుస్థాపన, నౌపడ వద్ద నిర్వాసిత కాలనీ తదితర అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన చేస్తారు. మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్య నారాయణ ఆధ్వర్యంలో మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, తలశిల రఘురాం, మారీటైమ్ బోర్డు చైర్మన్ కె.వెంకటరెడ్డి, కిల్లి కృపారాణి, కార్పొరేషన్ల చైర్మన్లు పేరాడ తిలక్, ఎం.శ్రీకాంత్ తో పాటు పలువురు అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి బొత్స

నాడు వైఎస్సార్.. నేడు వైఎస్ జగన్



- వంశధార నీటిని పొలాలకు తరలించిన తండ్రీ తనయులు
- గొట్టా బ్యారేజీ ఎగువన కొత్తగా 'లిఫ్ట్' ఏర్పాటు
- నేడు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: సిక్కోలు చరిత్రలో కొత్త అధ్యాయం మొదలుకానుంది. సముద్రం వైపు పరుగులు పెడుతున్న వంశధారను ఒడిసి పట్టి జలాశయంలో ఉంచేందుకు సరికొత్త ప్రయత్నం మొదలు కానుంది. గొట్టా బ్యారేజీ నుంచి వంశధార నీటిని హిరమండలం జలాశయంలోకి ఎత్తిపోసేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు బుధవారం సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులు పూర్తయితే జలాశయం నిండు కుండలా మారి..సిక్కోలును సస్యశ్యామలం చేస్తుంది.

వాస్తవానికి జిల్లాలో వంశధార పేరు చెబితే గుర్తుకువచ్చే మొదటి పేరు వైఎస్ రాజశేఖర రెడ్డి. దాదాపు 2.50 లక్షల హెక్టార్లు ఖరీఫ్, రబీల్లో పంటలతో కళకళలాడాలంటే ఆయకట్టు అంతటికీ వంశధార జలాలు అందాలని జలయజ్ఞం మొదలుపెట్టారు. దానిలో భాగంగా 87,88 ప్యాకేజీ పనులు ఆయన హయాంలోనే పూర్తి చేశారు. 19.5 టీఎంసీల సామర్థ్యంతో హిరమండలం రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆయన హయాంలోనే దాదాపు పూర్తయింది. కాకపోతే, ఒడిశా పరిధిలో నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఆ రాష్ట్రం అడ్డు చెబుతుండడంతో సైడ్ వియర్ ద్వారా రిజర్వాయర్‌కు నీరు మళ్లించేలా పనులు చేపట్టారు. ఈలోగా ఆయన మరణం.. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం, చంద్రబాబు ప్రభుత్వం ఒడిశాతో ఉన్న సమస్యను క్లియర్ చేయలేదు. పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరందించే ప్రయత్నం చేయలేదు. వైఎస్సార్ నిర్మించిన పనులతో వరద కాలువ ద్వారా 3నుంచి 5టీఎంసీల నీరు ఆయకట్టుకు వెళ్తోంది. దీంతో వంశధార ప్రాజెక్టు ఉన్నా రైతులకు మేలు జరగడం లేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అటు ప్రతిపక్ష నేతగా, ఇటు ముఖ్యమంత్రిగా ఒడిశా ప్రభుత్వంతో సంప్రదింపులు చేశారు. వారు సానుకూలత వ్యక్తం చేసినప్పటికీ అక్కడున్న పరిస్థితుల దృష్ట్యా మన ప్రభుత్వానికి సహకరించలేదు.

లిఫ్ట్‌తో పరిష్కారం..

ఒడిశా అడ్డంకుల నేపథ్యంలో గొట్టా బ్యారేజీ నుంచి వరద నీటిని జలాశయంలోకి తరలించే ఆలోచన వచ్చింది. ప్రస్తుతం హిరమండలం రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజ్ కింద 2.5 టీఎంసీల నీరు ఉంటుంది. ఫ్లడ్‌ఫ్లో కెనాల్, కొండ చరియల నుంచి వచ్చే నీరు మరో 4టీఎంసీలు ఉంటుంది. మిగతాది నింపాలంటే ఒకటి నేరడి బ్యారేజీ నిర్మాణం పూర్తి చేసి నదిలో నీటిని మళ్లించడం, లేదంటే గొట్టా బ్యారేజీ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేయడమే మార్గం. అయితే నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు కారణంగా ఈ లోపు మొత్తం ఆయకట్టును సస్యశ్యామలం చేయాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తప్పనిసరని భావించింది. గొట్టా బ్యారేజీ ఎగువన కోరాడ గ్రామం వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి సుమారు 100 రోజుల కాలంలో 16గంటల పాటు పంపింగ్‌తో 2.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న హిరమండలం రిజర్వాయర్‌కు 12టీఎంసీలకు పైగా నీటిని లిఫ్ట్ చేయనున్నారు. దీని వల్ల ఖరీఫ్, రబీలో మొత్తం ఆయకట్టుకు నీరు అందుతుంది.

రూ.140.16కోట్లకు కాంట్రాక్ట్..

వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. మూడు ప్రధాన సంస్థలు పాల్గొన్నాయి. మేఘా ఇంజినీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కావేరీ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్సు లిమిటెడ్, రాఘవ కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు వర్క్ కోసం పోటీ పడ్డాయి. వీటిలో తక్కువ కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ టెండర్ దక్కించుకుంది. ఎస్టిమేటెడ్ కాస్ట్ వాల్యూస్ రూ.135.85కోట్లుగా ప్రభుత్వం నిర్దేశించగా, దానికి 3.69 శాతం ఎక్సెస్‌తో రూ.140.16కోట్లకు కోట్ చేసి వర్క్ కైవసం చేసుకుంది. ఇప్పుడా పనులకు సీఎం శంకుస్థాపన చేస్తున్నారు.

తూర్పు తీరం.. ప్రగతి సిందూరం

- ఉత్తరాంధ్రకే తలమానికంగా మూలపేట పోర్టు
- రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందే పోర్టుగా నిలిచే అవకాశం
- సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన నేడు



మూలపేట వద్ద పైలాన్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ, మారీటైం బోర్డు చైర్మన్ వెంకటరెడ్డి తదితరులు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోంది. జిల్లాకే కాదు ఉత్తరాంధ్ర మొత్తానికి తలమానికంగా నిలిచేలా మూలపేట పోర్టు నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్టుకు సీఎం చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన జరగనుంది. పోర్టుకు కావాల్సిన భూ సేకరణ ఇప్పటికే జరిగింది. మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లో ఎకరాకు రూ.25 లక్షల పరిహారం చెల్లించారు. ఈ నిర్వాసితుల కోసం ఎకరాకు రూ.26 లక్షలు ఇచ్చి కె.నౌపడ సమీపంలో భూమిని కొనుగోలు చేశారు. రూ.35 కోట్ల వ్యయంతో అక్కడ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మించనున్నారు. దాదాపు వెయ్యి ఎకరాల్లో పోర్టు రాబోతోంది.

ప్రస్తుతానికి తూర్పు తీరంలో ఉత్తరాంధ్రలో ప్రస్తుతం విశాఖపట్టణం పోర్టు ఒక్కటి మాత్రమే జల మార్గంలో వ్యాపార లావాదేవీలకు అనుకూలంగా ఉంది. ఒడిశా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్య ప్రదేశ్‌లకు జల మార్గంలో అతి తక్కువ దూరం కలిగిన పోర్టు మరొకటి లేదు. దీంతో రాష్ట్రంలో నాలుగు చోట్ల పోర్టులు నిర్మిస్తున్నా అత్యంత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్న పోర్టుగా మూలపేట పోర్టును భావిస్తున్నారు. టెక్కలి ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నీలి గ్రానైట్ తదితర ఖనిజాలు లభ్యమవుతున్నాయి. అలాగే 65 గ్రానైట్ క్వారీలు, వందకుపైగా పాలిషింగ్ యూనిట్లు ఇక్కడే ఉన్నాయి. ఈ గ్రానైట్‌ను అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేసేందుకు పోర్టు ఉపయోగపడుతుంది. మత్స్యసంపద గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇక పలాస జీడిపప్పు ఎగుమతులు, దిగుమతులకు కూడా ఈ పోర్టు ఉపయోగపడుతుంది.

ట్రిపుల్ ధమాకా

టెండర్లు పూర్తి

పోర్టు నిర్మాణానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఫేజ్-1 పనులను చేపట్టేందుకు విశ్వ స ముద్ర గ్రూప్ కాంట్రాక్ట్ దక్కించుకుంది. తొలి దశ నిర్మాణానికి ప్రైవేటు, ప్రభుత్వ భూమి, కోస్టల్ తీర ప్రాంత భూములను సేకరించింది. టెక్కలి మండలం బూరగాం, పాత నౌపడ, కొండ భీంపురం, నందిగాం మండలంలోని డిమ్మిలాడ నర్సీపురం, దేవలబద్ర, సంతబొమ్మాళి మండలం మర్రిపాడు, కస్పా నౌపడ, రాజపురంలో రైతులతో సంప్రదింపులు చేసి ప్రభుత్వ భూములను సేకరించింది. సేకరించిన భూముల్లో రోడ్డు కనెక్టవిటీ కోసం 327.75 ఎకరాలు, రైల్వే కనెక్టవిటీ కోసం 100.27ఎకరాలు, మిగతాది పోర్టు కోసం వినియోగించనున్నారు.

పోర్టు స్వరూపమిది..

మూలపేట పోర్టును నిర్మించేందుకు ఇప్పటికే రూ.4,361.91కోట్లతో ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చింది. ల్యాండ్ లార్డ్ మోడల్ విధానంలో నిర్మిస్తున్న ప్రాజెక్టును రూ.2,949.70కోట్లతో కాంట్రాక్ట్‌ను ఖరారు చేసింది. పోర్టు వార్షిక సామర్థ్యం 83.3మిలియన్ టన్నులు కాగా, తొలి దశలో 23.5మిలియన్ టన్నుల సామర్థ్యంతో నాలుగు బెర్తుల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పన జరుగుతాయి. నాలుగు బెర్తుల్లో రెండు జనరల్ కార్గోకు, ఒకటి బొగ్గు, ఇంకొకటి కంటైనర్‌తో పాటు ఇతర ఎగుమతి, దిగుమతులకు వినియోగిస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 25వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.



అప్రోచ్ ఛానెల్ 3.3 కిలోమీటర్లు, జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ 13.6కిలోమీటర్ల నాలుగు లైన్ల రహదారి, 10.6 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. గొట్టా బ్యారేజీ నుంచి 0.5ఎంఎల్‌డీ నీటిని అక్కడికి సరఫరా చేయనున్నారు. నిర్మాణానికి అవసరమైన ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్, మారిటైమ్ బోర్డు ద్వారా బ్యాంకుల నుంచి రుణ ఆమోదం కూడా వచ్చింది.

మెరుగైన పరిహారం..

పోర్టు కోసం భూములు ఇచ్చిన విష్ణుచక్రం గ్రామానికి చెందిన వారికి కె.లింగుడు, సంతబొమ్మాళి, మూలపేటకు చెందిన వారికి కె.లింగుడు, ఇజ్జువురంలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మించనున్నారు. రైతులకు పరిహారంతో పాటు ఇళ్లు కోల్పోయిన వారి ఇంట్లో ఉన్న 18 ఏళ్లు పైబడిన 590మందికి రూ. 10లక్షలు చొప్పున పీడీఎఫ్ ప్యాకేజీ ఇస్తున్నారు. 594 మందికి ఇంటి నిర్మాణం కోసం ఐదు సెంట్లు చొప్పున భూమి ఇచ్చి మోడల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీగా తీర్చిదిద్దనున్నారు. ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నారు.

గంగపుత్రుల బెంగ తీరేలా



- రూ. 366కోట్లతో బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్
- నేడు సీఎం చేతుల మీదుగా ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: మనకంటూ ఓ హార్బర్ రానుంది. వేట కోసం వేరే రాష్ట్రాలు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న గంగపుత్రుల బెంగ తీరేలా బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించనున్నారు. జిల్లాలో పలాస నియోజక వర్గ పరిధిలోని తీరప్రాంత మత్స్యకారుల కోసం ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. కానీ ఏ ఒక్క ముఖ్యమంత్రి ఆ దిశగా ప్రయత్నించలేదు. కానీ సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టితో ప్రస్తుతం వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మితమవుతోంది. అలాగే ఫిషింగ్ హార్బర్ ప్రతిపాదన కూడా కలగానే మిగిలిపోయింది. ఎట్టకేలకు ఆ కల నెరవేరనుంది. విశ్వసముద్ర సాగర మాల ప్రాజెక్టులో భాగంగా మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తోంది. అందులో భాగంగా 193 కిలోమీటర్ల తీర ప్రాంతంలో సరాసరి లక్షా 95వేల మెట్రిక్ టన్నుల మత్స్య సంపద లభిస్తున్న మన జిల్లాలో కూడా ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. బుడగట్లపాలెం ప్రాంతం చేపలు వేటకు అనువైనదిగా గుర్తించి ఎంపిక చేశారు. రూ.366కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. టెండర్లు కూడా ఖరారయ్యాయి. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. మత్స్య సంపదకు మంచి మార్కెట్ కల్పించేందుకు హార్బర్ ఉపయోగపడుతుంది. చేపల వేట, ఉత్పత్తి, అమ్మకం పెరుగుతాయి. ఇది పూర్తయితే మత్స్యకారుల సంపదకు మంచి మార్కెట్ వస్తుంది. టూరిజం అభివృద్ధి చెందుతుంది. ప్రాంతీయ ప్రగతి సాధ్యపడుతుంది. పూర్తిస్థాయిలో మౌలిక వసతులు, రోడ్లు అభివృద్ధి చెందుతాయి. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నరసన్నపేట నియోజకవర్గాల మత్స్యకారులకు ఈ హార్బర్ వల్ల ప్రయోజనం కలగనుంది. వలస పోవాల్సిన అవసరం ఉండదు.

వైఎస్సార్ సీపీ వచ్చాక..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులకు ఎంతో మేలు జరిగింది. కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ అమలు చేసినప్పుడు జిల్లాకు చెందిన మత్స్యకారులు గుజరాత్, చెన్నై తదితర ప్రాంతాల్లో చిక్కుకున్నారు. రూ. 3కోట్లు ఖర్చు పెట్టి జిల్లాకు చెందిన 3064 మంది మత్స్యకారులను 46 బస్సుల ద్వారా తీసుకొచ్చారు.

చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

గార: చారిత్రక కట్టడాలను కాపాడుకుందామని పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపీనాథ్ జెనా అన్నారు. మంగళవారం ప్రపంచ వారసత్వ సంపద దినోత్సవం సందర్భంగా శాలిహుండం బౌద్ధారామాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో 1982లో చారిత్రక కట్టడాల కోసం ప్రత్యేకంగా వరల్డ్ హెరిటేజ్ డే ఉండాలని తీర్మానం చేసి 1983 నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. చారిత్రక కట్టడాలపై అవగాహన లేక చాలామంది ధ్వంసం చేస్తున్నారని చెప్పారు. చారిత్రక ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం బోరవానిపేట సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శాలిహుండం బౌద్ధారామాల విశిష్టత బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ కె.వీరాంజనేయులు, డాక్టర్ దీబానెంద్రనాథ్ బోహి, జి.సూర్యప్రకాష్, జె.కమలహాసన్, బి.నవీన్‌కుమార్, ఎం.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

20న జాబ్‌మేళా

కాశీబుగ్గ: పలాసలోని డాక్టర్ కణితీష్ ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 20న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పైల జవహర్ తెలిపారు. షిర్డీసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్(కడప) ఆధ్వర్యంలో జరిగే ఎంపికలకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్‌తో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9701566392, 94403 44958 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఇదే కంపెనీ ఆధ్వర్యంలో ఈ 21న ఎచ్చెర్ల గవర్నమెంట్ ఐటీఐలో క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారని పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 08942-270919, 270944

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13 (2) క్రింద (చట్టం 54 క్రింద 2002) ప్రకటన.

1) బారువ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 08947-235040

Ref : తేది.16.03.2023

దిగువ వారికి

1) శ్రీ తెలుకల సోము రాజు, తండ్రి. టి. రామనాథ సాహు తెలుకల, డి.నెం.7-5-451, కుమ్మరిపేట, బారువ, శ్రీకాకుళం జిల్లా-532263.

1(బి) సహ-పూచీదారు : శ్రీ లొట్ల నాగరాజు, తండ్రి. సత్యం లొట్ల, ఇ.నెం.7-4-345, శ్రీసైప వీధి, బారువ, సోంపేట, శ్రీకాకుళం జిల్లా-532263

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు – మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి – ఎన్.పి.ఎ గా వర్గీకరింపబడినది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ తెలుకల సోము రాజు, బారువ బ్రాంచి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది.12.02.2023 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది.28.02.2023 నాటికి రూ.4,50,502.86 పై (అక్షరాల నాలుగు లక్షల యాభై వేల ఐదు వందల రెండు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ తేదీ నాటికి అంటే తేది.12.02.2023 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ w.e.f తేది.12.02.2023 నుండి 28.02.2023 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు / ఛార్జీలు	మొత్తం బకాయి
Housing Loan	రూ.4,30,155.86 పై	రూ.20,339/-	రూ.8	0.00	రూ.4,50,502.86 పై
మొత్తం బకాయి :					రూ.4,50,502.86 పై

ఆస్తి వివరములు : సోంపేట మండలం, బారువ పంచాయితీ, బారువపేట గ్రామం, కుమ్మరిపేట వీధి యొక్క పడమర వైపున వద్ద డోర్ నెం.7-5-467 వద్ద గల సర్వే నెం.518 లోని 66 చ॥గ॥లకు సమానమైన 55.44 చ॥మీ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలంగా సూచించబడిన మరియు తూర్పు-పడమర 60 అ॥లు, ఉత్తరం-దక్షిణం 9.9 అ॥లకు సమానమైన 594 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం యొక్క షెడ్యూల్ ఆస్తి. హద్దులు : తూర్పు : రాజమార్గం (రోడ్డు), దక్షిణం : నాగుల రామలక్ష్మి యొక్క ఇల్లు, పడమర : ఈరోతు యర్రమ్మ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : కీలు కనకమ్మ యొక్క ఇల్లు.

2) కొత్తూరు బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 08946-248068

Ref:CRLD:SN:78700/11/165 తేది.27.03.2023

దిగువ వారికి

1 లేటు శ్రీ లాడి రాజేష్, తండ్రి. దిల్లేశ్వర రావు లేటు, డోర్ నెం.2-25, రోడ్డు వీధి, సింగిడి భామిని-532456.

1 (ఎ) శ్రీమతి లాడి శ్రీదేవి, భర్త. లేటు శ్రీ లాడి రాజేష్, డోర్ నెం.2-25, రోడ్డు వీధి, సింగిడి భామిని-532456.

1 (బి) శ్రీమతి లాడి శ్రీదేవి, ఇద్దరు మైనర్ పిల్లల తల్లి మరియు సహజ సంరక్షకులు, డోర్ నెం.2-25, రోడ్డు వీధి, సింగిడి భామిని-532456. (మరణించిన దరఖాస్తుదారు లాడి రాజేష్ యొక్క చట్టరీత్యా వారసులు)

1 (సి) శ్రీమతి లాడి కోమలి, భర్త. దిల్లేశ్వర రావు, డోర్ నెం.2-25, రోడ్డు వీధి, సింగిడి భామిని-532456. (సహ-పూచీదారు)

1 (డి) శ్రీ భోగి తిరుమల రావు, తండ్రి. బి. రంగనాథం, సింగిడి, వయా భామిని మండలం, శ్రీకాకుళం జిల్లా-532456. (సహ-పూచీదారు)

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు – మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి – ఎన్.పి.ఎ గా వర్గీకరింపబడినది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా చిరునామాదారుడు నెం.1, కొత్తూరు బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది.17.09.2021 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది.24.03.2023 నాటికి రూ.7,75,745/- (అక్షరాల ఏడు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ తేదీ నాటికి అంటే తేది.17.09.2021 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ w.e.f తేది.17.09.2021 నుండి 24.03.2023 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు / ఛార్జీలు	మొత్తం బకాయి
ABPTL Loan	రూ.6,54,664/-	రూ.1,18,852/-	రూ.2229.00	0.00	రూ.7,75,745 పై
మొత్తం బకాయి :					రూ.7,75,745 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, భామిని మండలం, బొరుబుజల పంచాయితీ, సింగిడి గ్రామం, అల్లికం బత్తిలి మెయిన్ రోడ్డు, తూర్పు వైపున, డోర్ నెం.4-132, 4-133 వద్ద గల 137.5 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు నివాసయోగ్యమైన భవనం. హద్దులు : తూర్పు : రాధ గోవింద మాలి యొక్క మెట్ట భూమి, దక్షిణం : పెద్దిన లక్ష్మీనారాయణ యొక్క ఆర్.సి.సి.ఇల్లు, పడమర : అలికాం బత్తిలి రోడ్డు, ఉత్తరం : శకలాబత్తుల రమేష్ యొక్క మూడు అంతస్తుల ఆర్.సి.సి.ఇల్లు.

3) Ref:CRLD:SN:78700/11/164 తేది.27.03.2023

దిగువ వారికి

1(ఎ) మెస్సర్స్ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్ & సెల్ కేర్, ప్రొప్రయిటర్ : శ్రీ లాడి రాజేష్ (లేటు), 2-25, రోడ్డు వీధి, సింగిడి భామిని, కొత్తూరు, శ్రీకాకుళం-532455.

1(బి) శ్రీ భోగి తిరుమల రావు, తండ్రి. బి. రంగనాథం, సింగిడి, వయా భామిని మండలం, శ్రీకాకుళం జిల్లా-532456 (సహ-పూచీదారు)

3) దరఖాస్తుదారు (మరణించినారు) శ్రీ లాడి రాజేష్ (లేటు), మరణించిన వారి ఆస్తి శ్రీ లాడి రాజేష్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు

3(ఎ) శ్రీమతి లాడి శ్రీదేవి, భర్త. లాడి రాజేష్ (లేటు), 1-41, మెయిన్ రోడ్డు, సింగిడి, శ్రీకాకుళం, ఆం.ప్ర-532456. (మరణించిన ప్రొప్రయిటర్ శ్రీ లాడి రాజేష్ యొక్క చట్టరీత్యా వారసులు)

3(బి) శ్రీమతి లాడి శ్రీదేవి, భర్త. లాడి రాజేష్ (లేటు), ఇద్దరు మైనర్ పిల్లల యొక్క తల్లి మరియు సహజ సంరక్షకురాలు, 1-41, మెయిన్ రోడ్డు, సింగిడి, శ్రీకాకుళం, ఆం.ప్ర-532456.

3(సి) శ్రీమతి లాడి కోమలి, భర్త. దిల్లేశ్వర రావు (లేటు), 2-25, రోడ్డు వీధి, సింగిడి భామిని, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532456 (మరణించిన ప్రొప్రయిటర్ శ్రీ లాడి రాజేష్ యొక్క చట్టరీత్యా వారసులు)

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు – మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి – ఎన్.పి.ఎ గా వర్గీకరింపబడినది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా చిరునామాదారుడు నెం.1, కొత్తూరు బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది.01.12.2021 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది.28.02.2023 నాటికి రూ.2,81,645.75 పై (అక్షరాల రెండు లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల నలభై ఐదు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ తేదీ నాటికి అంటే తేది.01.12.2021 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ w.e.f తేది.02.12.2021 నుండి 28.02.2023 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు / ఛార్జీలు	మొత్తం బకాయి
OCCGN Loan	రూ.2,43,168.75 పై	రూ.38,477/-	రూ.0.00	0.00	రూ.2,81,645.75 పై
మొత్తం బకాయి :					రూ.2,81,645.75 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, హిరమండలం సబ్-జిల్లా, కొత్తూరు మండలం, కల్లిమ్మ పంచాయితీ, కల్లిమ్మ గ్రామం, సర్వే నెం.288-2, శ్రీ సాయినాథ రియల్ ఎస్టేట్, కొత్తూరు లే-అవుట్ ప్లాట్ నెం.768, తూర్పు నుండి పడమర 13 అ॥లు (3.965 మీ), ఉత్తరం నుండి దక్షిణం 55 అ॥లు (16.775 మీ) = 79.44 చ॥గ॥లు (66.73 చ॥మీ॥లు) యొక్క స్థలం. హద్దులు : తూర్పు : లే-అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.767, ఉత్తరం : ప్లాట్ నెం.769, దక్షిణం : లే-అవుట్ రోడ్డు.

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) విభాగము పరిధిలో మీరు చెల్లించవలసిన పైన చెప్పిన బకాయి మొత్తముతో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు వడ్డీ రేటు ప్రకారము ఎన్.పి.ఎ తేదీ నుండి నెలవారీ వడ్డీతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ పైన తెలిపిన ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకొని తగు చర్యలు తీసుకొనుటకు మాకు ఆవశ్యకం ఏర్పడుతుంది.

1) బకాయి మొత్తములను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది మరియు అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తము బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2) సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంకు వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించబడినది / నివారించబడినదని దయచేసి మీరు గమనించగలరు. ఇంకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.

3) సదరు చట్టం 13(8) విభాగం ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీ చేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట, లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు ఈ నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయములోనైనా పైన తెలిపిన మాచే డిమాండు చేయబడిన మొత్తముతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటిని చెల్లించడం ద్వారా మీ సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోగలరని దయచేసి గమనించగలరు.

తేది : 18.04.2023
స్థలం : శ్రీకాకుళం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా